జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.


epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త
తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి వెళతాం - ఎడిటర్

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

సోమవారం | 1-07-2024 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 60 పేజీలు: 4 వెల : రూ.7



జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త
తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి వెళతాం - ఎడిటర్
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

సోమవారం | 1-07-2024 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 60 పేజీలు: 4 వెల: రూ.7




## జెమ్స్‌లో..
# అరుదైన శస్త్ర చికిత్స
### సర్జికల్ ఆంకాల్‌జిస్ట్ డాక్టర్ బమ్మిడి సందీప్ బృందం విజయం


**శ్రీకాకుళం, జూన్ 30 (వార్త) :** ఇటీవల శ్రీకాకుళం రూరల్ మండలంలోని రాగోలులో ఉన్న జెమ్స్ ఆసుపత్రి సూపర్ స్పెషాలిటీ విభాగంలో అరుదుగా శస్త్ర చికిత్స చేశారు. అరుదుగా ఏర్పడిన థైమోమా క్యాన్సర్ కణితిని శస్త్ర చికిత్స ద్వారా తొలగించి బాధితుడిని ప్రాణాపాయం నుంచి రక్షించారు. ఈ శస్త్ర చికిత్సను సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ బమ్మిడి సందీప్, కార్డియోథొరాసిక్ సర్జన్ డాక్టర్ శివనాగార్జున బృందం నిర్వహించారు. వారు మాట్లాడుతూ చాతి భాగంలో ఈ థైమోమా అనే కణితులు అరుదుగా వస్తాయని, రోగికి ఈ కణితి ఊపిరితిత్తులు, గుండె పైభాగం వరకు వ్యాపించిందని చెప్పారు. దీన్ని సకాలంలో గుర్తించి శస్త్ర చికిత్స చేసి తొలగించామన్నారు. శస్త్ర చికిత్స అనంతరం రోగి కోలుకుంటున్నాడని తెలిపారు.

### కొన్ని క్యాన్సర్లకు టీకాలతో చెక్..
#### సర్జికల్ ఆంకాల్‌జిస్ట్ డాక్టర్ బమ్మిడి సందీప్

రాగోలులోని జెమ్స్ సూపర్ స్పెషాలిటీ విభాగంలో నాలుగు నెలలుగా సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ సందీప్ వైద్య సేవలందిస్తున్నారు.



అనతి కాలంలోనే అనేక మంది క్యాన్సర్ రోగులను గుర్తించి సరైన వైద్య సేవలందిస్తున్నారు. ఇందులో భాగంగా సుమారు 130కి పైగా శస్త్ర చికిత్సలు విజయవంతంగా నిర్వహించారు. క్యాన్సర్ రోగులకు సకాలంలో సరైన వైద్యం అందించడమే తన లక్ష్యమని, ఏ కణితులనైనా ముందుగా గుర్తించి వైద్యం అందిస్తే రోగి మనుగడను పొడిగించే అవకాశం ఉంటుందని చెప్పారు. కొన్ని రకాల క్యాన్సర్లను స్క్రీనింగ్ పద్ధతిలో ముందుగా గుర్తించి నయం చేయ వచ్చన్నారు. వాటిలో ముఖ్యంగా గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్‌ను వ్యాక్సినేషన్ ద్వారా వ్యాధి సోక కుండా అరికట్టవచ్చన్నారు. ఈ టీకాలను యుక్త వయస్కులు వేసుకోవాలని సూచించారు. దీనిపై త్వరలో జెమ్స్ ఆసుపత్రి ఆధ్వర్యంలో జిల్లాలో వ్యాక్సినేషన్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు.




## సాగునీటికి
# అత్యంత ప్రాధాన్యత
### రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చంనాయుడు



శ్రీకాకుళం / నరసన్నపేట, జూన్ 30 **(వార్త)**: జిల్లాలో సాగునీటికి అత్యంత ప్రాధాన్యత కల్పించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు స్పష్టం చేశారు. ఆదివారం నరసన్నపేట మండల పరిషత్ కార్యాలయంలో వంశధార అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈ ఖరీఫ్ నాటికి రైతులు అందరికీ సాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలనీ సమూన్ తో పాటు పలువురు శాసనసభ్యులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గొట్టా బ్యారేజ్‌లో
# నేడు సాగునీరు విడుదల




శ్రీకాకుళం/నరసన్నపేట, జూన్ 30 **(వార్త)**: గొట్టా బ్యారేజ్‌లో సోమవారం ఉదయం సాగునీరు విడుదల చేసేందుకు ముహూర్తం ఖరారు చేశారు. ఈ మేరకు మంత్రి అచ్చం నాయుడు మాట్లాడుతూ ఈ బాధ్యతలను పాతపట్నం ఎమ్మెల్యే గోవిందరావు స్వీకరించి నీటిని విడుదల చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం బ్యారేజ్‌లో 2000 టీఎంసీల వాటర్ ఉందని అధికారులు ఆయనకు తెలియజేశారు. వంశధార కాలువలకు ఆనుకుని ఉన్న పిల్ల కాలువలను వెంటనే పరిశుభ్రం చేయాలని మంత్రి అచ్చం నాయుడు ఆదేశించారు. ఈ పనులను జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా వీటిని ప్రవేశపెట్టాలని ఆయన సూచించారు. దీనిపై పిడి చిట్టి రాజు మాట్లాడుతూ ఇప్పటికే 1386 పిల్ల కాలువలను గుర్తించడం జరిగిందని ఇప్పటికే చాలా వరకు పిల్ల కాలువలను పరిశుభ్రం చేయడం జరిగిందని ఆయన దృష్టికి తీసుకువచ్చారు.



## రవీంద్రబాబు ప్రజలకు
# ఎనలేని సేవలందించారు
### ఎమ్మెల్యే కూన రవికుమార్

**బూర్జ, జూన్ 30 (వార్త):** ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందాలని తపించిన ఎంపీడీవో రవీంద్రబాబు సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం నిర్వహించిన రవీంద్రబాబు ఉద్యోగ విరమణ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఉద్యోగ విరమణ ప్రతి ఉద్యోగికి సహజమని, ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకం అర్హులైన ప్రతి ఒక్కరికీ అందాలని తపించి ప్రభుత్వానికి, పేద ప్రజలకు మధ్య వారధిగా పనిచేసిన వారికి ఎప్పుడు గౌరవం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా సభకు విచ్చేసిన అతిథులు రవీంద్రబాబును ఘనంగా సన్మానించారు. అనంతరం రవికుమార్ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ప్రాంతంలో గడచిన ఐదేళ్లలో లక్షల కోట్ల ప్రజాధనాన్ని మాజీ సీఎం జగన్, మంత్రులు లూటీ చేసి, ప్రజల సొమ్ముతో ప్యాలస్‌లు ఎలా నిర్మించారని మండిపడ్డారు. ఎంపీడీవో రవీంద్రబాబు బూర్జ మండలంలో ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. గత ప్రభుత్వ విధానాలపై నిప్పులు చెరిగారు. రోడ్లు వేసుకోలేకపోయారని, నదుల అనుసంధానం, వంశధార, ఆఫ్‌షోర్ ప్రాజెక్టులను పూర్తి చేయలేకపోయారన్నారు. త్వరలో ఆమదాలవలస శ్రీకాకుళం ప్రధాన రహదారి పనులు పూర్తి చేస్తామని చెప్పారు. నాగావళి వంశధార కాలువలు అనుసంధానం చేస్తామని తెలిపారు. గత ప్రభుత్వం నియంతృత్వపు పోకడలు, పెద్దఎత్తున అవినీతి, ప్రజల స్వేచ్ఛను హరించడం వల్లే ప్రజలు ఆయనకు గుణపాఠం చెప్పారన్నారు. ఈ ఎన్నికల్లో ప్రభుత్వ వైఫల్యాలు ఒక భాగం మాత్రమేనని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తానని చెప్పారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ వీరికట్లవిశ్వ ప్రసాద్, రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షుడు, మాజీ జడ్పీటీసీ సభ్యుడు ఆనేపు రామకృష్ణ నాయుడు, అధికారులు, రాజకీయ ప్రతినిధులు, పాల్గొన్నారు.

# ఎంపీ దృష్టికి గ్రామ సమస్యలు



**గార, జూన్ 30 (వార్త):** కళింగపట్నం పంచాయతీలో ఉన్న నగరాలపేట గ్రామంలో ఉన్న సమస్యలను శ్రీకాకుళం నియోజకవర్గం పార్లమెంటు సభ్యులు రామ్మోహన్‌నాయుడు దృష్టికి సాయిరాం తీసుకువెళ్లారు. గతంలో టీడీపీ హయామ్‌లోనే అభివృద్ధి చేపట్టారని, అనంతరం కుంటిపడిందని ఎంపీ రామ్మోహన్‌నాయుడుకు వివరించారు. దీనిపై స్పందించిన ఎంపీ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## పర్యావరణ పరిరక్షణకు
# మొక్కలు దోహదం

### పవన్ కళ్యాణ్ గ్రీన్ ఆర్మీ శాశ్వత గౌరవ అధ్యక్షులు కోన కృష్ణారావు
### డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌పై వినూత్న అభిమానాన్ని చాటిన జనసైనికులు
### పది వేల నుండి లక్ష మొక్కలు నాటడమే ధ్యేయం: అధ్యక్షుడు గిరీష్



**పలాస, జూన్ 30 (వార్త) :** శత శాతం స్ట్రైక్ రేట్‌తో పోటీ చేసి అన్ని సీట్లు గెలుచుకున్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అని పలాస నియోజకవర్గంలో జనసైనికులు అన్నారు. ఆయన డిప్యూటీ సీఎంగా ప్రమాణస్వీకారం చేసి పంచాయతీ రాజ్, గ్రామీణ నీటిపారుదల, గ్రామీణాభివృద్ధి, అటవీ, పర్యావరణం, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖలు చేపట్టిన సందర్భంగా తమవంతు బాధ్యతగా తమ అభిమాన నాయకుడి శాఖకు సంబంధించిన సహకారం ఇవ్వాలన్నారు. వచ్చే ఐదేళ్లలో లక్ష మొక్కులు నాటడమే ధ్యేయంగా పవన్ కళ్యాణ్ గ్రీన్ ఆర్మీగా ఏర్పడి ఈ మహోన్నతమైన కార్యక్రమానికి శ్రీకారం చుడతామన్నారు. అందులో భాగంగా పలాస-కాశీబుగ్గ నెహ్రూ పార్క్ సమీపంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆదివారం చేపట్టారు. పలాసలో పర్యావరణ పరిరక్షణ బాధ్యత తీసుకుంటామని, గత ఐదేళ్లలో పర్యావరణానికి ప్రతికూల కార్యక్రమాలు గత ప్రభుత్వ హయాంలో చేపట్టిందని, అందుకు భిన్నంగా పలాసలో వచ్చే ఐదేళ్లలో విస్తృతంగా మొక్కలు నాటి, పలాస ప్రజల క్లీన్ అండ్ గ్రీన్ కలను నిజం చేసేందుకు జనసైనికులంతా పని చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు, పవన్ కళ్యాణ్ గ్రీన్ ఆర్మీ శాశ్వత గౌరవ అధక్ష్యుడు కోన కృష్ణారావు, అధ్యక్షుడు గిరీష్, ఉపాధ్యక్షుడు ప్రదీప్, పట్టి ఉదయ్‌కిరణ్, కిషోర్, కోశాధికారి సంకు శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి దీనబంధు పాత్రో, జాయింట్ సెక్రటరీలు కిరణ్, కార్తీక్, అజయ్, ఉల్లాసపేట శ్రీను, సభ్యులు హేమ, రఘు, కిరణ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శుల ఎన్నిక





**పలాస, జూన్ 30 (వార్త):** పలాస-కాశీబుగ్గ ఎలక్ట్రానిక్ మీడియాకు సంబంధించిన అధ్యక్ష కార్యదర్శుల ఎన్నికలు పలాసలో ఆదివారం నిర్వహించారు. ఈ ఎన్నికలో కృష్ణకు స్వల్ప ఓట్లు పోలయ్యాయి. ఈ పోటీలో చిరుగుపల్లి నేతాజీ అధ్యక్షునిగా, జయంతి మాష్టారు కార్యదర్శిగా ఎన్నుకున్నారు. అయితే గత ఏడాది కూడా నేతాజీ అధ్యక్షునిగా ఎలక్ట్రాన్ మీడియా జర్నలిస్టులు ఎన్నుకున్నారు. ఏడాది పాటు తనకు ఓటు వేసి అధికారమిచ్చిన మిత్రులందరికీ అన్ని విధాల నేతాజీ సహాయ సహకారాలు అందించడంతో తిరిగి మరోసారి నేతాజీని ఎన్నుకున్నారు.

## ఢిల్లీరావుకు జాతీయ పురస్కారం



**వీరఘట్టం, జూన్ 30 (వార్త):** జాతీయ స్థాయిలో ఎస్.ఢిల్లీరావు ( ఐఏఎస్)కు అరుదైన పురస్కారం లభించింది. ఇందులో భాగంగా ఢిల్లీలో కేంద్ర హెూమ్ శాఖ సహాయమంత్రి నిత్యానందరాయ్ నుంచి ఈ పురస్కారాన్ని ఆదివారం అందుకున్నారు. కేంద్ర, రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్‌ల సమక్షంలో బాలల రక్షణ, సంరక్షణ, భద్రత విషయాల్లో పూర్తి స్థాయిలో సేవలు అందించినందుకు జాతీయ స్థాయిలో ఈ పురస్కారం లభించింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు కూడా పాల్గొన్నారు. ఈయనకు జాతీయ పురస్కారం లభించడం పట్ల పలువురు విద్యావేత్తలు, సంఘ సంస్కర్తలు, కాపు సంఘ నాయకులు, అభిమానులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# సంపదలను కొల్లగొట్టే
# కార్పొరేట్ల దోపిడీని ప్రతిఘటిద్దాం




### ఆదివాసీ భాష, సంస్కృతి, హక్కుల రక్షణకై పోరాడుదాం
### అఖిల భారత ఆదివాసీ వేదిక (ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం-ఏఐటీఎఫ్)
### అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్)
### శ్రీకాకుళం జిల్లా కమిటీల ఉమ్మడి పిలుపు

**మందస, జూన్ 30 (వార్త):** ఆదివాసీల అస్తిత్వాన్ని, భాషా సంస్కృతులను రూపుమాపి మెజారిటీ సమూహాల సంస్కృతి పేరిట ఆర్ఎస్ఎస్ బీజేపీ నేతృత్వంలోని భారత పాలకులు సాంస్కృతిక దాడికి పాల్పడుతున్నారని అఖిలభారత ఆదివాసీ వేదిక (ఏఐటీఎఫ్) శ్రీకాకుళం జిల్లా కమిటీ నాయకులు ఎస్.పున్నయ్య, ఎస్.రాజారావు, ఎస్. దశరథ, ఎస్.మోహన్‌రావు, ఎస్.వాసు దేవరావు, అఖిల భారత రైతుకూలీ సంఘం (ఏఐకేఎంఎస్) జిల్లా కమిటీ నాయకులు గొరకల బాలకృష్ణ ఉమ్మడిగా పిలుపునిచ్చారు. మన భూములు, మన అడవులు, మన సహజ వనరుల రక్షణకు ఆదివాసీ ప్రజలు ఐక్యంగా కదలాల్సిన చారిత్రక అవసరం ఏర్పడిందని, శ్రీకాకుళం జిల్లా మందస మండలం ఆదివాసి ప్రాంతంలోని కొండలోగాం గ్రామంలోని కామ్రేడ్ సవర చిలకమ్మ స్మారక స్తూపం ఆవరణలో ఆదివారం నిర్వహించిన సంస్మరణ సభలో వారు పాల్గొని మాట్లాడారు. 168 వసంతాల ఆదివాసీల చారిత్రాత్మక తిరుగుబాటును వారు గుర్తు చేశారు. ఈ పోరాటంలో అమరులైన ఆదివాసీ బిడ్డలు సిద్ధూ కానూ నాయకత్వంలో అనేక మంది ఆదివాసీ అమరుల త్యాగాలని స్మరించుకుంటూ ఆదివాసి సామాజిక ఆర్థిక సంస్కృతిపై జరుగుతున్న దాడులను ప్రతిఘటించాలని వారు పిలుపునిచ్చారు. ప్రగతి శీల మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పోతనపల్లి కుసుమ, ప్రగతిశీల యువజన సంఘం జిల్లా కన్వీనర్ సార జగన్ మాట్లాడుతూ హిందత్వవాద ఆరెస్సెస్ దాని అనుబంధ సంస్థలూ హిందూ రాష్ట్రం పేరుతో మనల్ని మత ప్రాతపదికన విభజించి హిందుత్వీకరణ చేయటానికి ప్రయత్నిస్తున్నాయనీ ఇటీవల కాలంలో మణిపుర్‌లో ఆదివాసీ వ్యతిరేక విచ్ఛిన్నకర రాజకీయాలను చూస్తున్నామన్నారు. మావోయిస్టులను ఎదుర్కొనే పేరుతో భద్రతా దళాలు చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో ఆదివాసీలను మూకుమ్మడిగా చంపుతున్నాయనీ ఇవన్నీ కూడా ఆదివాసీ సామాజిక నేపథ్యం కలిగిన మహిళ భారత రాష్ట్రపతిగా కొనసాగుతున్న కాలంలోనే జరుగుతున్నాయనే విషయాన్ని గమనిం చాలన్నారు. ప్రజలు సంఘటితపడి సమరశీలంగా ప్రతిఘట నోద్యమాలను నిర్మించడం ద్వారానే ఈ దోపిడీ విధానాలకు అడ్డకట్ట వేయగలమన్నారు.

## సాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు



**జలుమూరు, జూన్ 30 (వార్త):** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ మన్‌జీర్ జిలానీ సమూన్, కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆధ్వర్యంలో ఇరిగేషన్ సమీక్ష సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు సకాలంలో సాగునీరు అందించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు బగ్గు రమణమూర్తి, గొండు శంకర్, మామిడి గోవిందరావు, గౌతు శిరీష, వంశధార డివిజన్ అధికారులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో పెన్షన్ల పెంపు

**కంచిలి, జూన్ 30 (వార్త):** మండలంలో జూలై ఒకటి నుంచి కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పెంచిన పెన్షన్లు పంపిణీ చేస్తారని టీడీపీ నాయకుడు శ్రీరాంపురం మాజీ సర్పంచ్ మాదిన రామారావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం సామాజిక పెన్షన్లు రూ.నాలుగు వేలతోపాటు గత మూడు నెలలకు సంబంధించి రూ.వెయ్యి చొప్పున మొత్తం రూ.ఏడు వేలు అందజేస్తారని తెలిపారు. అలాగే దివ్యాంగులకు కూడా పెంచిన పెన్షన్ సచివాలయం సిబ్బంది ద్వారా సోమవారం ఉదయం ఆరు గంటల నుండి పంపిణీ చేస్తారన్నారు. మండలంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.



## పింఛన్ల పంపిణీలో ప్రతి నాయకుడు పాల్గొనాలి

**జలుమూరు, జూన్ 30 (వార్త):** నేటి నుంచి చేపట్టే ఎన్టీఆర్ భరోసా పంపిణీ కార్యక్రమంలో ప్రతి నాయకుడు సచివాలయ సిబ్బందితో కలిసి పాల్గొనాలన్నారు. మండల, టౌన్ పార్టీ అధ్యక్షులు, డివిజన్, వార్డు అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్, బూత్, సెక్షన్ ఇన్‌చార్జ్‌లు, అన్ని పార్టీల నాయకులు ఆయా సచివాలయం పరిధిలో ఇంటింటికీ వెళ్లి పింఛన్లు పంపిణీ చేయాలి. స్థానిక సర్పంచ్లు, మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు తమ పంచాయతీలోని అన్ని ఏరియాలలో పంపిణీ చేపట్టేలా కనీసం వార్డులలో లబ్ధిదారులకు పెన్షన్లను పంపిణీ చేసి టెస్ట్ మోనియల్స్ సోషల్ మీడియాలో పోస్ట్ చేయాలి.

జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## టీడీపీ సీనియర్ నాయకుడి మృతి

**జలుమురు, జూన్ 30 (వార్త):** మండలంలోని చిన్నదుగాం పంచాయతీ టీడీపీ సీనియర్ నాయకుడు, సర్పంచ్ పీస శ్రీనివాసరావు అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. ఆయన మృతదేహానికి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, కోటబొమ్మాళి మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్, జలుమూరు మండల ముఖ్య నాయకులు సంతాపం తెలిపారు.

## లబ్ధిదారుల ఇంటి వద్దకే ఎన్టీఆర్ భరోసా పింఛన్లు

**మందస, జూన్ 30 (వార్త):** లబ్ధిదారుల ఇంటి వద్దకే ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందజేస్తారని మాజీ సర్పంచ్ డుంకురు తిరుపతి, టీడీపీ పట్టణ అధ్యక్షుడు గార కృష్ణారావు, ప్రధాన కార్యదర్శి రాజాన మహేశ్ అన్నారు. స్థానిక విలేకరులతో ఆదివారంఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పింఛన్లు పెంచి, గడచిన మూడు నెలలకు సంబంధించి రూ. మూడు వేలను కూడా అందజేస్తున్నారన్నారు. దేశంలోనే తొలిసారిగా ఇంటింటికీ వెళ్లి పెంచిన పింఛన్లు అందజేస్తున్నారని తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో భాగంగా వెయ్యి రూపాయలు, మూడు నెలల బకాయి మొత్తం రూ. 7వేలను దివ్యాంగులకు రూ. 9వేలును అందజేస్తామన్నారు. చంద్రబాబుకు ప్రజలపై ఉన్న అభిమానానికి ఇదే నిదర్శనమని చెప్పారు. గత ప్రభుత్వం రూ.వెయ్యి పెంచేందుకు ఐదేళ్లు సాగదీసిందని విమర్శించారు. పెంచిన, బకాయి అందుకుంటున్న లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. మందస పట్టణంలోని సెగిడివీధిలో సోమవారం పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషా ఇంటి వద్దకే పింఛన్లును అందజేస్తారన్నారు. లబ్ధిదారులు ఎక్కడకు వెళ్లనక్కర్లేదని, ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తామన్నారు.

## నాయకుల చిత్రపటాలకు పాలాభిషేకం



**సంతబొమ్మాళి, జూన్ 30 (వార్త) :** కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో చెప్పిన విధంగా మొదటి నెలలోనే పెంచిన పింఛన్లను ప్రజలకు అందజేయడం హర్షణీయమని మరువాడ సర్పంచ్ ధనలక్ష్మి దాసురాజు అన్నారు. ఈ మేరకు మరువాడ పంచాయతీలో ఆదివారం నిర్వహించిన ప్రజా వేదిక వద్ద పింఛన్‌దారులతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం ఏప్రిల్, మే, జూన్ నెలలోని బకాయితో కలిపి జూలై ఒకటిన రూ. ఏడు వేలు పంపిణీ చేసి పింఛనుదారుల ముఖాల్లో ప్రభుత్వం ఆనందం నింపిందన్నారు. అలాగే మేఘవరం పంచాయతీలో టీడీపీ నాయకులు, కూటమి నేతలు చిత్ర పటాలకు లబ్ధిదారులతో కలసి క్షీరాభిషేకం చేశారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ఉదయం ఐదు గంటల నుంచే ప్రతి ఇంటికి వెళ్లి నగదు అందజేసే ఈ బృహత్తర కార్యక్రమంలో పాల్గొం టున్నందుకు ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పింఛన్‌దారులు, మహిళలు, మాజీ వైస్ ఎంపీపీ భీమారావు, మాజీ సర్పంచ్ నూకయ్య, పరపటి రాజశేఖర్ రెడ్డి, వంక సోమేశ్వరరావు, కొర్లయ్య, నీలవేణి, శ్రీరాములు, వార్డ్ మెంబెర్స్, యువకులు, నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## యువకుడి హత్య

* సున్నాపురం బీచ్‌లో ఘర్షణ
* దారికాసి కత్తులతో దాడి
* మృతుడు బాలుది కేదారిపురం గ్రామం



**ఇచ్ఛాపురం, జూన్ 30 (వార్త):** ఒడిసా రాష్ట్రం సున్నాపురం బీచ్ సమీపంలో ఇచ్ఛాపురం మండలం కేదారిపురం గ్రామానికి చెందిన యువకుడు ఆశి బాలు(27) దారుణహత్యకు గురయ్యాడు. ఒడిసా పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ఆదివారం తన స్నేహితులతో కలిసి సున్నాపురం బీచ్‌కు వెళ్లాడు. సాయంత్రం సమయంలో ఇచ్ఛాపురం పట్టణానికి చెందిన కొంతమంది యువకులతో ఘర్షణ పడ్డారు. తర్వాత ఏమి జరిగిందో తెలియదు గాని ఆరు గంటల సమయంలో బీచ్ నుంచి వస్తుండగా దారి కాసి ఇచ్ఛాపురం పట్టణానికి చెందిన కొందరు వ్యక్తులు కత్తులతో దాడి చేసి హత్య చేశారు. విషయం తెలుసుకున్న ఒడిశా పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం బరంపురం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఒడిసా పోలీసులు తెలిపారు.

# అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకోండి

## ఎమ్మెల్యే అశోక్‌బాబుకు యూనియన్ వినతి




**సోంపేట, జూన్ 30 (వార్త):** అగ్రిగోల్డ్ బాధితులకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసి ఆ కుటుంబాలను ఆదుకోవాలని అగ్రిగోల్డ్ అసోసియేషన్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పుక్కళ్ల అరేలమ్మ ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్‌బాబుకు విజ్ఞప్తి చేశారు. ఆయన స్వగృహం రామయ్యపుట్టుగలో బాధితులతో ఆదివారం కలిసి వెళ్లిన ఆమె ముందుగా అశోక్‌బాబుకు ఘనంగా సన్మానించారు. అనంతరం అగ్రిగోల్డ్ కంపెనీలో దశాబ్దాలుగా పనిచేసిన తాము అనేక కష్టనష్టాలు ఎదుర్కొన్నామని, అప్పట్లో ప్రస్తుత ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ తమ సమస్యలకు పరిష్కారం కల్పిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. అంతకు ముందు ఎమ్మెల్యే సమక్షంలో అగ్రిగోల్డ్ బాధితులు ర్యాలీ నిర్వహించి న్యాయం చేయాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు బాబు, పి.వెంకట్రావు, భాస్కరరావు, లక్ష్మీనారాయణ, జి.బాలకృష్ణ, ఎస్.సురేష్, జయలక్ష్మి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు. అలాగే సోంపేట పట్టణానికి చెందిన శ్రీశయనులు ఎమ్మెల్యే అశోక్‌బాబును ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసి ఆ సంఘాధ్యక్షుడు రెల్ల నారాయణ ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో బీన ఆనంద్, డి.రాము, మాజీ ఎంపీపీ చిత్రాడ శ్రీను, బీన వంశీ. హేమరావు, ప్రదీప్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ఏర్పాటుకు పవన్ కళ్యాణ్ కృషి ఎనలేనిది



**పలాస, జూన్ 30 (వార్త) :** రాష్ట్రంలో 2024 ఎన్నికల్లో కూటమి ఏర్పాటుకు పవన్ కళ్యాణ్ చేసిన కృషి ఎనలేనిదని జనసేన నాయకులు డాక్టర్ దానేటి శ్రీధర్ అన్నారు. పలాస రైల్వే ఇనిస్టిట్యూట్‌లో జనసేన నాయకులు అట్టాడ వాసు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన విజయోత్సవ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. కూటమి బలంతో కేంద్ర విమాయనాశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు 3.50 లక్షలు, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష 40 వేలకు పైబడి మెజారిటీతో గెలుపొందారన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో మంత్రులుగా ఉండడంతో జిల్లా అభివృద్ధి పథంలో పయనిస్తుందని తెలిపారు. రానున్న పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో కూడా కూటమి విజయం సాధించేందుకు ఇప్పటి నుంచే జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు ఐకమత్యంతో పని చేసి ప్రజలకు సేవలందించాలని పిలుపునిచ్చారు. పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష పదవి బాధ్యతలు చేపట్టిన శుభతరుణంలో ప్రజలకు సేవలు అందించేందుకు గ్రామాల్లో పర్యటిస్తున్నారని తెలిపారు. ఖరీఫ్ సీజన్లో పంట భూములకు సాగునీరు అందించేందుకు చర్యలు చేపడుతున్నారన్నారు. అనంతరం ఆయనకు కూటమి నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బి.నాగరాజు, డొక్కరి శంకర్, టంకాల రవి శంకర్ గుప్తా, సప్ప నవీన్, దేవా, అశోక్, రాము, కేదార్, మోహన్, కార్తిక్, చిన్ని, చైతన్య, పృథ్వి, సంతోష్, గోపాలరావు, నీలకంఠం, సందీప్, గీతా గణపతి, ఈశ్వరరావు, తేజ, రాజు, మిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ

**బూర్జ, జూన్ 30 (వార్త):** మండలంలోని పెద్దలంకాం పంచాయతీ పరిధిలో జనసేన నేతలు ఆ పార్టీ జెండాను ఆదివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఆ పార్టీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు పిసిని చంద్రమోహన్, నియోజకవర్గ ఇంచార్జ్ పేడాడ రామ్మోహన్‌రావు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ పెద్దాలంకం గ్రామ నాయకులు సురేష్ , జనసేన టీం సమక్షంలో ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి చాలా కష్టపడ్డారని, ఈ సందర్భంగా పతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో ప్రజలందరూ జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ నాయకత్వం కోరుకుంటున్నారని దీన్ని దృష్టిలో పెట్టుకొని రాబోయే రోజుల్లో ప్రజల తరపున పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బూర్జ మండల ఉపాధ్యక్షుడు మజ్జి రాంబాబు, సరుబుజ్జిలి మండల అధ్యక్షుడు పైడి మురళీమోహన్, జిల్లా సంయుక్త కార్యదర్శి కీర్తి సుశీల, తెలుగుదేశం నాయకులు మామిడి వెంకట సూర్యనారాయణ, కుమారపు అచ్చెంనాయుడు, గుండ రమేష్, మండల నాయకులు తోట అప్పలరాజు, కేత సాయి, మన్మధ రావు, శ్రీధర్, దిలీప్, మౌళి, క్రాంతి, శివాజీ, రమేష్, దాలినాయుడు, గణేష్, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం




## నేటి నుంచి కొత్త చట్టాలు అమలు



**గార, జూన్ 30 (వార్త):** నేటి నుంచి మూడు కొత్త చట్టాలు అమల్లోకి రానున్నాయి. భారతీయ నుంచి 5 సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్యా అధినియం అనే మూడు కొత్త చట్టాలు జులై 1 నుంచి అమల్లోకి రానున్నాయి. దేశంలో అమలువుతున్న ఇండియన్ పీనల్ కోడ్, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ స్థానంలో ఇవి రానున్నాయి. ఈ చట్టాలు శిక్షల కంటే న్యాయానికి ప్రాధాన్యత ఇస్తాయని, భారతీయ ఆదర్శాలను ప్రతిబింబిస్తాయని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా గతంలో పేర్కొన్నారు.





### కళింగపట్నం అభివృద్ధికి
# కట్టుబడి ఉన్నా

### శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్







**గార, జూన్ 30 (వార్త):** మండలంలోని కళింగపట్నం అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని, సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకుంటానని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ తెలిపారు. కళింగపట్నం గ్రామస్తులు ఎమ్మెల్యే గొండు శంకర్‌ను గ్రామానికి పొట్నూరు కృష్ణమూర్తి, పొట్నూరు విన్నారావు, తాళ్లూరు ప్రసాద్ మాస్టారు, పొట్నూరు వైకుంఠరావు, ఎంపీటీసీ శ్రీధర్ రెడ్డి, మాజీ వైస్ సర్పంచ్ మందుల అన్నాజీరావు, వ్యాపారి దాలినాయుడు, నీలాపు రాజశేఖర్ ఆధ్వర్యంలో ఆయన్ను ఆదివారం మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా గ్రామస్తులంతా కలిసి మేళ తాళాలు, మంగళ వాయిద్యాల నడుమ భారీ ర్యాలీ నిర్వహించారు. మహిళలు శంకర్ నుదుటన తిలకాలు దిద్దారు. ముందుగా స్థానిక అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మదీనాబాబా దర్గాకు తీసుకువెళ్లి ఇమాములతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మదీనా బాబాకు పట్టు వస్త్రాలను సమర్పించారు. అనంతరం సభా ప్రాంగణం వద్ద ఎమ్మెల్యే శంకర్‌కు శాలువలు, పూలమాలలతో సత్కరించారు. గ్రామస్తులను ఉద్దేశించి ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా గ్రామాల్లో కనీస మూలిక సదుపాయాలు నోచుకోలేక పోయిందన్నారు. కళింగపట్నంలో సమస్యలను పరిష్కరించేందుకు పూర్తిస్థాయిలో చిత్తశుద్ధితో కృషిచేస్తానని శంకరన్న గ్రామస్తులకు హామీని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గార హౌస్ ఆఫీసర్ శ్రీకృష్ణప్రసాద్ తన సిబ్బందితో బందోబస్తును ఏర్పాటు చేశారు.

# అంబేద్కర్ చైర్ నెలకొల్పాలి

### వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నను కోరిన దళిత సంఘాలు నేతలు

**శ్రీకాకుళం/నిమ్మాడ జూన్ 30 (వార్త):** శ్రీకాకుళం అంబేద్కర్ విశ్వవిద్యాలయంలో జరుగుతున్నా అక్రమాలు నియామకాలు, అడ్డగోలు ప్రమోషన్స్,అవినీతి, నిధులు దుర్వినియోగం ఎస్సీ, ఎస్టీ లకు రూల్ ఆఫ్ రిజర్వేషన్లు పాటించకపోవడం మాజీ ఉపకులపతి నిమ్మ వెంకట్రావు చేపట్టినా 34 మంది అడ్డగోలు నియామకాలను తక్షణమే రద్దు చేయాలని కోరుతూ ఆదివారం మధ్యాహ్నం దళిత సంఘాల జెఎసి ఆధ్వర్యలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు, ప్రస్తుత ఉపకులపతి కె. ఆర్ రజిని 6 నెలలుగా కాలయాపన చేస్తూ ఎస్సీ ఎస్టీ లకు అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక న్యాయ పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గాసి గణేష్, కులనిర్మూలన పోరాట సమితి జిల్లా అధ్యక్షులు బెలమర ప్రభాకర్, అంబేద్కర్ చైర్ సాధన సమితి కన్వీనర్ టొ%శీ%పల రమణ, దళిత హక్కుల పరిరక్షణ సమితి జిల్లా నాయకులు ధనరాజ్, మాలమహానాడు జిల్లా నాయకులు సంబారికి సూరిబాబు, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నగర అధ్యక్షులు కానుకుర్తి గోవింద్ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు రాకోటి రాంబాబు, సల్ల రాజు, తదితరులు పాల్గొన్నారు.



## లబ్ధిదారులు ఇళ్ల వద్దకే ఎన్టీఆర్ భరోసా పింఛన్లు

### ఎంపీడీవో ఉమాసుందరి



**సంతబొమ్మాళి, జూన్ 30 (వార్త ) :** ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు లబ్ధిదారులు ఇళ్ల వద్దకు వెళ్లి పంపిణి చేయాలనీ ఎంపీడీఓ ఉమాసుందరి పంచాయతీ కార్యదర్శులకు సచివాలయం సిబ్బందికి తెలిపారు. ఈ మేరకు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలు మేరకు పింఛన్లును ఉదయం 5.30 గంటలకు లబ్ధిదారులు ఇళ్ల వద్దకు వెళ్లి అందజేయాలన్నారు. పింఛన్ల పంపిణీ కి కావలిసిన నగదును, క్లస్టర్లు వారిగా పంపిణి సిబ్బందికి స్కానర్లు, రసీదు పుస్తకాలు, స్టాంప్యాడ్స్ అందించారు. పింఛన్లు పంపిణిలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టామని ఎంపీడీవో సిబ్బందికి సూచించారు.

Printed and published on behalf of CHOWDARI and printed at RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam. srikakulam dist. ANDHRAPRADESH STATE 532001 published at RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam dist ANDHRAPRADESH STATE 532001 Editor: Chowdari Pramod E-mail:jatheeyavaartha @gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:016413